విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్
- ముగిసిన సాక్షి మీడియా ఉచిత బ్యాడ్మింటన్ శిక్షణ



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో డీసీపీ

మంచిర్యాలటౌన్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలతో శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉంటారని మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రంగంపేటలోని మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో సాక్షి మీడియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత బ్యాడ్మింటన్ శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా ముఖ్య అతిథిగా డీసీపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న 30 మంది చిన్నారులను పరిచయం చేసుకుని బ్యాడ్మింటన్ ఆడారు. సాక్షి మీడియా ఉచిత శిక్షణ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను శిక్షణ పొందిన చిన్నారులకు అందించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఖాళీగా ఉండకుండా వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న మీడియా సంస్థలు విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలని, సాక్షి మీడియా ఇందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సాక్షి మీడియా ఉచిత బ్యాడ్మింటన్ శిక్షణకు సహకరించిన మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సాక్షి బ్యూరో ఇంచార్జి ఏ.రాజు, యాడ్స్ అసిస్టెంట్ ఆఫీసర్ మనోహర్, ఆర్‌సి ఇన్‌చార్జి బి.ఉపేందర్, మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ మధు, కోచ్‌లు నాగేంద్ర, ప్రణీత్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి. సుధాకర్, కోశాధికారి సత్యపాల్ రెడ్డి, సాక్షి రిపోర్టర్లు పాల్గొన్నారు.



బ్యాడ్మింటన్ ఆడుతున్న చిన్నారులను పరిచయం చేసుకుంటున్న డీసీపీ సుధీర్‌కేకన్

ఇంకా నేర్చుకోవాలని ఉంది



బ్యాడ్మింటన్ మా స్కూల్లో, ఇంటి దగ్గర ఆడుతుంటాను. కానీ ఎలా ఆడాలనే దానిపై మాకు కోచ్ బాగా నేర్పించారు. బ్యాడ్మింటన్ ఎలా ఆడాలో నేర్చుకునేందుకు మాకు ఈ కోచింగ్ ఉపయోగపడింది. ఇంకా ఎంతో నేర్చుకోవాలని ఉంది. ఈ సెలవుల్లో పూర్తిగా నేర్చుకుంటాను.

నాగుల సాత్విక, 5వ తరగతి, మంచిర్యాల

ఆట బాగుంది



వేసవి సెలవుల్లో బ్యాడ్మింటన్ ఆట నేర్చుకోవడం ఎంతో బాగుంది. బ్యాట్ పట్టుకుని ఆడుకోవడం ఇబ్బంది అనుకున్నాను. కానీ కోచ్‌లు మాకు బ్యాట్‌ను ఎలా పట్టుకోవాలి, ఎలా ఆడాలి అని చాలా బాగా నేర్పించారు. నేను స్కూల్‌కు వెళ్లిన తరువాత బ్యాడ్మింటన్ ఆడుకుంటాను.

ఏ. సుస్వర, 3వ తరగతి, మంచిర్యాల

మంచిగా నేర్పిస్తున్నారు



బ్యాడ్మింటన్ ఆడాలంటే నాకు భయం వేసింది. ఇక్కడికి వచ్చిన మొదటి రోజు ఆడేందుకు భయపడ్డా. కానీ కోచ్‌లు బ్యాట్‌ను ఎలా పట్టుకుని, ఎలా ఆడాలని మంచిగా నేర్పించారు. ఇప్పుడు నాకంటే పెద్ద వాళ్లతోనూ నేను బ్యాడ్మింటన్‌ను ఆడుతున్నాను.

దుర్గం దేవాన్ష్, 2వ తరగతి, మంచిర్యాల

టెక్నిక్స్ నేర్పించారు



బ్యాడ్మింటన్‌ను ఏదో సరదాగా నా స్నేహితులతో రోజూ ఆడుతుంటాను. కానీ సాక్షి మీడి యా ఉచిత బ్యాడ్మింటన్ శిక్షణలో చాలా టెక్నిక్స్ నేర్పించారు. సరదాగా ఆడే ఆటను, పద్ధతి ప్రకారంగా ఎలా ఆడాలో నేర్చుకున్నాను.

పి. వైష్ణవి, ఇంటర్, మంచిర్యాల

ఆసక్తితో నేర్చుకున్నా..



బ్యాడ్మింటన్‌లో శిక్షణ తీసుకోవాలని నాకు ఆసక్తి ఉంది. సాక్షి ఆధ్వర్యంలో ఉచిత బ్యాడ్మింటన్ శిక్షణ ఇస్తున్నట్లు తెలుసుకుని హాజీపూర్ మండలం గుడిపేట నుంచి వస్తున్నాను. ప్రతిరోజు శిక్షణ పొందడంతో అన్ని రకాల మెలకువలను తెలుసుకుంటూ ఆసక్తితో నేర్చుకుంటున్నాను.

హర్షిత్ వర్మ, 7వ తరగతి, గుడిపేట్

ప్రతీ సెలవులకు నేర్పించాలి



ప్రతిసారి స్కూళ్లకు సెలవులు ఇచ్చినప్పుడు ఏదో ఒక ఆటను నేర్పిస్తే బాగుంటుంది. బ్యాడ్మింటన్‌తో పాటు, చెస్, క్యారం, బాస్కెట్‌బాల్ వంటివి నేర్పిస్తే అన్ని ఆటలను నేర్చుకునేందుకు అవకాశం ఉంటుంది. సెలవుల్లో సమయం వృథా కాకుండా ఉపయోగకరంగా ఉంటుంది.

శివర్ధన్, 5వ తరగతి, మంచిర్యాల

ఆడుతుంటే బాగుంది



సమ్మర్ హాలీడేస్ వస్తే ఇంట్లో వాళ్లు బయటకు వెళ్లవద్దని అంటారు. సెలవుల్లో ఇంట్లోనే ఉంటే బోర్ కొడుతుంది. బ్యాడ్మింటన్‌లో శిక్షణ కోసం ప్రతిరోజు రావడం, ఆడుతుంటే ఎంతో బాగుంది. సెలవులు అయ్యే వరకూ ప్రతిరోజు బ్యాడ్మింటన్‌ను నేర్చుకుంటాను.

విహాన్, 2వ తరగతి, మంచిర్యాల

అందరూ బాగా నేర్చుకున్నారు



సాక్షి మీడియా ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ ఉచిత శిక్షణను మా అకాడమీలో ఇచ్చేందుకు ముందుకు రావడం ఆనందంగా ఉంది. వచ్చిన విద్యార్థులు అన్ని రకాల మెలకువలను నేర్చుకున్నారు. ప్రతి ఒక్కరిలో ఆసక్తి ఉండడంతో వెంటనే అవగతం చేసుకున్నారు.

– నాగేంద్ర, మధు, ప్రణీత్, మాస్టర్ బ్యాడ్మింటన్ అకాడమీ కోచ్‌లు, ఫౌండర్

బతుకమ్మలతో నిరసన



బతుకమ్మలతో నిరసన తెలుపుతున్న జేపీఎస్‌లు

జన్నారం: న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. అదే విధంగా ముందుగా విధి నిర్వహణలో అమరులైనా కార్యదర్శులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ప్రధాన కార్యదర్శి ఎజాస్, నాయకులు మధు, వినోద్, శ్రీలత ఉన్నారు.

మాతా శిశు ఆస్పత్రిలో అంబలి పంపిణీ



అంబలి పంపిణీ చేస్తున్న రమేశ్, డాక్టర్ భీష్మ

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆస్పత్రిలో రాష్ట్ర కుమ్మర సంఘం రాజకీయ అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ జన్మదినం సందర్భంగా అంబలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ భీష్మ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.

డ్రాయింగ్‌లో మెలకువలు

మంచిర్యాలఅర్బన్: జిల్లా సైన్స్ కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మర్‌క్యాంపులో గురువారం డ్రాయింగ్‌పై మెలుకువలు నేర్పించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు లైవ్ డ్రాయింగ్ వేసిన చెన్నూర్‌కు చెందిన ఆర్టిస్టు పోచన్న డ్రాయింగ్‌పై అవగాహన కల్పించారు. లైవ్ డ్రాయింగ్‌పై వివరించారు. అప్పటికప్పుడు కొంత మంది పిల్లల లైవ్ డ్రాయింగ్ చిత్రాలు గీసి అబ్బురపరిచారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లా కేంద్రంలో రాంనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీ స్వామి తెలిపారు. ఉదయం 9 గంట నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని పలుకాలనీలకు సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

అమృత్ సరోవర్ పనుల పరిశీలన

కాసిపేట: మండలంలోని పల్లంగూడలో అమృత్ సరోవర్‌లో భాగంగా నడుస్తున్న చెరువు పనులను గురువారం ఎంపీడీవో ఎంఏ అలీం పరిశీలించారు. బౌండరీ ట్రెంచ్ వర్క్, పనులను పరిశీలించి కూలీల హాజరు శాతం తనిఖీ చేశారు. అనంతరం కోమటిచేనులో బృహత్ పల్లె ప్రకృతివనం, బుగ్గగూడెంలో పల్లె ప్రకృతివనం పనులను పరిశీలించారు. ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

పెళ్లికి ఆర్థిక సాయం

బెల్లంపలి: బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన నిరుపేద ముస్లిం యువతి పెళ్లికి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గురువారం రూ.10వేల ఆర్థిక సాయాన్ని కౌన్సిలర్ ఎలిగేటి సుజాత, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళా విభాగం వార్డు అధ్యక్షురాలు పాడిశెట్టి స్వరూప పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న చైర్మన్ ప్రభాకర్

నస్పూర్: మేడే సందర్భంగా మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల జీతాన్ని నెలకు రూ.వెయ్యి పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, కార్మికులు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఇందులో కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కొయ్యల వెంకటి, పలువురు మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శ్రమశక్తి అవార్డు గ్రహీతకు సన్మానం

రామకృష్ణాపూర్: శ్రమశక్తి అవార్డు పొందిన టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు, ఆర్‌కేపీ సీహెచ్‌పీ పిట్ కార్యదర్శి శంకర్రావును గురువారం సీహెచ్‌పీలో టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో శంకర్రావు ఎప్పుడు ముందుంటారని అన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపెల్లి సంపత్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు బడికల సంపత్, బీఆర్‌ఎస్ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, ఓ.రాజశేఖర్, నీలం శ్రీనివాస్‌గౌడ్, కోల చంద్రమోహన్ పాల్గొన్నారు.

న్యూఇండియా పార్టీతోనే ఆర్థిక స్వేచ్ఛ



మాట్లాడుతున్న నాయకులు

మందమర్రిరూరల్: దేశంలో ప్రతి పౌరుడికీ ఆర్థిక స్వేచ్ఛ న్యూ ఇండియా పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జేవీ రాజుభాయ్‌పటేల్ పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక విజయ సంకల్ప యాత్ర గురువారం మందమర్రి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూఇండియా పార్టీ అధికారంలోకి వస్తే దేశంలో ఆధార్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ప్రతీ నెల రూ.5వేల ఆర్థిక సాయం, ఆశక్తి గల కుటుంబానికి పారిశ్రామికంగా ఎదగడానికి రూ.12లక్షలు, వ్యవసాయ ప్రోత్సాహకంగా ఎకరానికి రూ.12వేలు అందిస్తూ ఉగ్యోగులుగా చేస్తామని అన్నారు. ఆ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ తిరుపతి ఉన్నారు.

మొక్కల సంరక్షణపై శ్రద్ధ

బెల్లంపల్లి: హరితహారం మొక్కల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రతపై బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కె.సమ్మయ్య ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. రోడ్ల వెంట ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను స్వయంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి నరికి వేత కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ గురువారం రెండో రోజు కూడా అదే ఒరవడిని సాగించారు. మున్సిపల్ కార్యాలయంలో పెరిగిన చెట్ల కొమ్మలను కత్తితో నరికి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లిరూరల్: బీఆర్‌ఎస్ పాలనతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. గురువారం బెల్లంపల్లి మండల లింగాపూర్ గ్రామంలో రూ.15 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో నిర్మించతలపెట్టిన కల్వర్టు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వాల పాలనలో గ్రామాలు అనేక సమస్యలతో సతమతం అయ్యేవని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాలనలో గ్రామాల్లో సమస్యలు పరిష్కారమై అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని సూచించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. గ్రామంలోని చెరువు కట్టపై సీసీ రోడ్డు నిర్మాణం కోసం సర్పంచ్, గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ పార్టీని ప్రతీ ఒక్కరూ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశం, జెడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సుభాష్ రావు, నాయకులు గణేశ్‌గౌడ్, వెంకటేష్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్

ప్రజా సమస్యలు పట్టవా?

- మండల సమావేశానికి సభ్యులు డుమ్మా!
- వాయిదా పడిన దండేపల్లి మండల సమావేశం

దండేపల్లి: ప్రజాసమస్యలపై చర్చించేందుకు మండల స్థాయిలో మూడు నెలలకొకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులే డుమ్మాకొట్టారు. దండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉంది. సమావేశానికి, ఎంపీటీసీ సభ్యులతో పాటు సర్పంచ్‌లు కూడా ఎవరూ హాజరు కాలేదు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి ఉండగా, మధ్యాహ్నం 12గంటల వరకు కూడా ఒక్క సభ్యుడు రాలేదు. దీంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో మల్లేశం తెలిపారు. మండల సమావేశానికి అధికారులు గైర్హాజరయితే ఆగ్రహం చెందే ప్రజాప్రతినిధులే, సమావేశానికి గైర్హాజరు కావడంతో సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. సభ్యులు.. గ్రామాల్లో నెలకొనే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే మీరే గిట్ల గైర్హాజరైతే ఎలా? అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.



ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు

పర్యవేక్షణ బాధ్యతలు అప్పగింత

దండేపల్లి: జేపీఎస్‌లు సమ్మెలో ఉండడంతో గ్రామాల్లో పారిశుధ్యం, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా మండల పరిషత్ సిబ్బందికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. మండలంలోని అల్లీపూర్ పంచాయతీకి ఎంపీడీవో మల్లేశం, తాళ్లపేట, దండేపల్లి, రెబ్బనపల్లి గ్రామాలకు ఎంపీవో సత్యనారాయణ, వెల్గనూర్, కాసిపేట, కొండాపూర్ గ్రామాలకు సీనియర్ పంచాయతీ కార్యదర్శి సత్తయ్య. కన్నెపల్లి, గూడెం, కర్ణపేట గ్రామాలకు సీనియర్ పంచాయతీ కార్యదర్శి సనంద. నాగసముద్రం, రాజుగూడ, మాకులపేట, లింగాపూర్ గ్రామాలకు సీనియర్ పంచాయతీ కార్యదర్శి ఖలీమ్. నెల్కివెంకటాపూర్, వందురుగూడ, చింతపల్లి, తానిమడుగు గ్రామాలకు సీనియర్ పంచాయతీ కార్యదర్శి సుష్మ. మామిడిపల్లి, కొత్త మామిడిపల్లి గ్రామాలకు జూనియర్ అసిస్టెంట్ అరుణ్‌కుమార్. మేదరిపేట, పెద్దపేట, లక్ష్మీకాంతపూర్ గ్రామాలకు టైపిస్టు నాగిరెడ్డి. కొర్విచెల్మ, ముత్యంపేట, చెల్కగూడ గ్రామాలకు జూనియర్ అసిస్టెంట్ కవిత. నర్సాపూర్, ద్వారక, ధర్మరావుపేట గ్రామాలకు టైపిస్టు రాజును నియమించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

భీమారం: మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రైతుబంధు మండల కోఆర్డినేటర్ మహేశ్వర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, సర్పంచ్ రాంరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ మేరకు మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం అమ్ముకునేందుకు వీలుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో సర్పంచులు గద్దెరాంరెడ్డి, తిరుపతి, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాజ్‌కుమార్‌నాయక్, ఐకేపీ ఏపీఎం త్రియంబక్, సీసీ దర్శనాల శంకర్, నాయకులు పాల్గొన్నారు.

సారంగపల్లిలో...

మందమర్రిరూరల్: మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ గుర్రం మంగ పీఏసీఎస్ ప్రభాకర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వేల్పుల రవి, తహసీల్దార్ సంపతి శ్రీనివాస్, కోఆప్షన్ మెంబర్ నసీరొద్దీన్, చిర్రకుంట సర్పంచ్ కొమురయ్య, బీఆర్‌ఎస్ నాయకులు ఫిరోజ్, శ్రీనివాసగౌడ్ ఉన్నారు.



చెన్నూర్‌రూరల్: ఆస్నాదలో ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

చెన్నూర్ మండలంలో...

చెన్నూర్‌రూరల్: మండలంలోని ఆస్నాద,కాచన్‌పల్లి గ్రామాలలో గురువారం ఐకేపి, పీఏసీఎస్, డీసీఎంఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోతె తిరుపతి, సర్పంచ్ ఏశేశ్వరం నాగభూషణం, వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇప్ప చంద్రయ్య, ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ బెల్లంకొండ కరుణసాగర్‌రావు పాల్గొన్నారు.

మాలమహానాడు పట్టణ కమిటీ ఎన్నిక

పాతమంచిర్యాల: జాతీయ మాలమహానాడు మంచిర్యాల పట్టణ కమిటీ ఎన్నికలు జిల్లా కేంద్రంలో గురువారం జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గజెల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా గజెల్లి రాజమల్లు, ఉపాధ్యక్షుడిగా కొప్పుల తిరుపతి, రెఝ్లి సతీష్, ప్రధాన కార్యదర్శిగా ఐత రాజశేఖర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆసాది పురుషోత్తం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతపురి జనార్దన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల నరేష్ పాల్గొన్నారు.

సమ్మర్ వాలీబాల్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం



విద్యార్థులకు వాలీబల్ అందిస్తున్న జెడ్పీటీసీ

చెన్నూర్‌రూరల్: మండలంలోని ఆస్నాద గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సమ్మర్ వాలీబాల్ కోచింగ్‌క్యాంపును గురువారం జెడ్పీటీసీ మోతె తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులతో పాటు ఈ ప్రాంత విద్యార్థులు సమ్మర్ క్యాంపును వినియోగించుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడలలో రాణిస్తూ ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏశేశ్వరం నాగభూషణం, వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, ఉప సర్పంచ్ నస్కూరి శ్రీనివాస్,మాజీ జెడ్పీటీసీ బెల్లంకొండ కరుణసాగర్‌రావు, నాయకులు బెల్లంకొండ సత్యనారాయణరావు, ఏశేశ్వరం నరసింహాచారి, ఇంగిలి రవి, పీఈటీ గాజుల శ్రీనివాస్, జాతీయ స్థాయి క్రీడాకారుడు అనుదీప్, సుదీప్‌కుమార్, కోచ్ దాద మనోహర్ పాల్గొన్నారు.

150మంది కూలీలకు తగ్గకుండా పని కల్పించాలి

చెన్నూర్‌రూరల్: ప్రతి గ్రామ పంచాయతీలో 150మంది కూలీలకు తగ్గకుండా పని కల్పించాలని డీఆర్డీవో శేషాద్రి అన్నారు. చెన్నూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి, భీమారం, జైపూర్ మండలాల ఉపాధి హామీ ఏపీవోలకు, టీఏలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డీఆర్డీవో హాజరై మాట్లాడారు. ఉదయం 11గంటల లోపు కూలీల హాజరు తీసుకోవాలని సూచించారు. ప్రతీ రోజు రూ.200ల నుంచి రూ.272 వరకు ప్రతి కూలీకి వచ్చేలా కొలతలు పెట్టి పని చేయించాలని ఆదేశించారు. కిష్టంపేట పంచాయతీలో ఐకేపీ, ఈజీఎస్ సహకారంతో వంద శాతం మరుగుదొడ్లు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శంకరమ్మ, అయిదు మండలాల ఏపీవోలు, సీడీసీఎల్ఆర్‌సీ సురేష్, టీసీఎస్ రాజ్‌కుమార్, టీఏలు, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్డీవో

పారిశుధ్యం లోపిస్తే చర్యలు

బెల్లంపల్లిరూరల్: గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని డీఎల్‌పీవో ఫణీందర్‌రావు అన్నారు. గురువారం బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న మురుగు కాల్వల పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి రోజు పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. రోడ్లు, మురుగునీటి కాల్వలను నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి సేంద్రియ ఎరువు తయారీపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. డీఎల్‌పీవో వెంట ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వీరబాబు ఉన్నారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎల్‌పీవో

భగీరథ పనులు పూర్తి చేయాలి

మంచిర్యాలటౌన్: పాతమంచిర్యాల 8వ వార్డులో గురువారం మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించి మిషన్ భగీరథ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వార్డులో ఇటీవల రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించి మధ్యలోనే వదిలేయడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మున్సిపల్ అధికారులతో కలిసి మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను చేపట్టడంతో పాటు, కరెంటు స్తంభాలు, డ్రెయినేజీ నిర్మాణాల పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, మున్సిపల్ ఇంజనీర్ మధుకర్, ఏఈ రాజేందర్, పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు.



వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య

చిరుతల రామాయణం

కోటపల్లి: మండలంలోని పార్‌పల్లి గ్రామంలో చిరుతల రామాయణం కనుల పండగగా ముగిసింది. గురువారం శ్రీ సీతారాముల పట్టాభిషేకం నిర్వహించగా తిలకించడానికి గ్రామస్తులతో పాటు సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వైస్ ఎంపీపీ వాలశ్రీనివాసరావు చిరుతల రామాయణం సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మీ, మండల అధ్యక్షుడు ఓదెలు పాల్గొన్నారు.



పూడికతీత ప్రారంభం

కాసిపేట: మండలంలోని పల్లంగూడలో గురువారం అమృత సరోవర్‌లో భాగంగా చెరువు పూడికతీత పనులు సర్పంచ్ దుస్స విజయ ప్రారంభించారు. ఈజీ ఎస్ ద్వారా చేపట్టిన పనులతో చెరువును అభివృద్ధి చేయాలని, త్వరగా పనులు పూర్తిచేయాలన్నారు.